క్లుప్తంగా

పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం అందజేత



నీటి శుద్ధి యంత్రం అందజేస్తున్న ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు

చిలుకూరు : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతిఒక్కరూ చేయూత నివ్వాలని ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ ములుగురు నాగరాజు అన్నారు. చిలుకూరు మండలంలోని ఆచార్యులగూడెంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 18 వేలు విలువ గల నీటి శుద్ధి యంత్రాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రామిరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నరసింహారెడ్డి, చైర్మన్ మైలారిశెట్టి నాగమణి, గ్రామ పెద్దలు మైలారిశెట్టి ఎలమందయ్య, గట్టు వీరయ్య, వెంకట రామనర్సయ్య, మహేష్, చిన సైదులు, వెంకన్న, అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయి మందిరానికి వెండి కడియం బహూకరణ



వెండి కడియం అందజేస్తున్న సూర్యప్రకాష్‌రావు దంపతులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో సాయి బాబాకు నడిగూడెంకు చెందిన వందనపు సూర్యప్రకాష్‌రావు, భారతమ్మ దంపతులు గురువారం వెండి కడియం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజశేఖర్‌శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు రేపాల పురుషోత్తం, కార్యదర్శి ఎంవీ రమణరావు, మహేష్, కృష్ణమూర్తి, వెంకటరత్నం, ఉషారాణి, ఉష పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితుల చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

కోదాడరూరల్ : మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన భూక్యా శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దీంతో భూక్యా శ్రీనుతో పాటు 1997 విద్యా సంవత్సరంలో పదవ తరగతి కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు అతని కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించారు. వారంతా కలిసి రూ.40,132 పోగు చేసి శుక్రవారం మృతుడి భార్యకు అందజేశారు. కార్యక్రమంలో ముడియాల నాగిరెడ్డి, కొప్పుల సాగర్‌రెడ్డి, సయ్యద్ మౌలానా, కందిబండ వెంకటేశ్వర్లు, జానీ, లక్ష్మీనారాయణ, భిక్షం, బ్రహ్మచారి, రామారావు, భూపతిరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రమేష్



మునగాల : కాంగ్రెస్ పార్టీ వెంకట్రాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకుడు కీత రమేష్ నియమితులయ్యారు. గురువారం మండలంలోని వెంకట్రాంపురంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి సమక్షంలో ఆయనను నియమించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షుడిగా ఎంపిక చేసిన కొప్పుల జైపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లా నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ మండల నాయకుడు గంగుల హరిబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నోట్ బుక్స్, పెన్నులు అందజేస్తున్న ఎంఈఓ కాటయ్య, తదితరులు

పాలకవీడు : మండలంలోని సజ్జాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కొండా వెంకన్న అతని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నోటు బుక్స్, పెన్నులు, కుర్చీలు, చిత్రపటాలు, ఆట వస్తువులను స్థానిక ఎంఈఓ కాటయ్య చేతుల మీదుగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, విజయలక్ష్మి, గ్రామస్తులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి

నడిగూడెం : మండలంలోని కరివిరాల నుంచి వేణుగోపాలపురం వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రోడ్డుపై లోతైన గుంతలు పడ్డాయి. కంకర తేలింది. రహదారిని ఇరువైపులా కంపచెట్లు కమ్మేశాయి. దీంతో ఇరు గ్రామాల ప్రజలు, రైతుల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అయినా ఈ రోడ్డు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఈ రహదారి అధ్వానంగా ఉండడంతో పలువురు చెన్నకేశ్వాపురం నుంచి ఆయా గ్రామాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఈ రహదారిని బీటీ రహదారిగా నిర్మించాలని గతంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు చెప్పినా స్పందన కరువైందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటీ రహదారిగా నిర్మించాలని కోరుతున్నారు.



కంకర తేలిన కరివిరాల- వేణుగోపాలపురం రోడ్డు

డొంక దారి ఇరువైపులా ఆక్రమణ

చిలుకూరు : మండల కేంద్రంలోని హరిజనవాడ వద్ద పెట్రోల్ బంక్ పక్కన గల డొంక నుంచి నారాయణపురం వరకు రోడ్డు (తాళ్ల బాట) ఆక్రమణకు గురైంది. దీంతో నిత్యం పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రెండు వాహనాలు వెళ్లేంతా ఉన్న రహదారి నేడు ఇరు పక్కల ఆక్రమించడంతో ఒక్క వాహనం కూడా సరిగా వెళ్లలేని పరిస్థితి నెలకొందని పలువురు రైతులు అంటున్నారు. ఈ డొంక రోడ్డు వెంట చిలుకూరు, నారాయణపురం గ్రామాలకు చెందిన రైతుల పొలాలు ఉన్నాయి. ప్రస్తుతం వరి కోతలు జరుగుతుండడంతో వరి కోత మిషన్లు ఆ రోడ్డులో వెళ్తే ఎదురుగా వాహనాలు వచ్చే పరిస్థితి లేదు. రెవెన్యూ అధికారులు స్పందించి డొంక రోడ్డును సర్వే చేసి ఆక్రమణలు తొలగించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.



ఇరుకుగా మారిన నారాయణపురం డొంక దారిలో పొలంలోకి ఒరిగిన వరి కోత మిషన్

పశువులను అక్రమంగా తరలిస్తే చర్యలు

- ఇన్‌చార్జ్ డీఎస్పీ మట్టయ్య

కోదాడరూరల్ : పశువులను అక్రమంగా కబేళాలకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ ఇన్‌చార్జ్ డీఎస్పీ మట్టయ్య వ్యాపారులను హెచ్చరించారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారులు నిబంధనల ప్రకారం పశువులను కొనుగోలు చేయాలని అన్నారు. సంతలోని షెడ్‌లలో పశువులను ఉంచొద్దని సిబ్బందికి సూచించారు. పశువుల అక్రమ రవాణాపై మార్కెటింగ్ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది నిఘా పెంచాలని అన్నారు. ఈ అక్రమ వ్యాపారంలో ఎంతటివారున్న వదిలేదిలేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్, కోదాడ మార్కెట్ కార్యదర్శి రాహుల్, పట్టణ సీఐ రాము, పశువైద్యాధికారి డాక్టర్ పెంటయ్య ఉన్నారు.



వ్యవసాయ మార్కెట్‌లో పశువుల వ్యాపారులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ మట్టయ్య

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

గరిడేపల్లి: సస్యరక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, ఎస్. సుగంధి అన్నారు. కేవీకేలో శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గురువారం గడ్డిపల్లి శ్రీమాతా అరవింద దేవాలయం ఎదుట అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, గ్రామంలో ఉన్న వనరుల గురించి విద్యార్థినులు అధ్యయనం చేసి అనంతరం గ్రామ విశ్లేషణ పటం రూపొందించి గ్రామస్తులకు వివరించారు. విత్తనాల ఎంపిక, వివిధ పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని అవగాహన కల్పించారు. వ్యవసాయంలో మెరుగైన ఫలితాల కోసం ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్‌కుమార్, ఎఫ్ఎస్‌సీఎస్ కార్యదర్శి సైదయ్య, కేవీకే ప్రోగ్రాం అసిస్టెంట్లు ఏ. నరేష్, ఎ. కిరణ్, పంచాయతీ కార్యదర్శి సైదా, విద్యార్థినులు అనిత, అన్మిషా, వర్షిత, అశ్విని, దీక్షిత, దివ్య, లావణ్య, నేహ, రైతులు రమేష్, వేణుగోపాల్, వెంకటేష్, ఎం. శ్రీనివాస్, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.



గడ్డిపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు, విద్యార్థినులు

డిప్యూటీ డీఎంహెచ్‌ఓకు ఘన సన్మానం





డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్‌కు స్వాగతం పలికి సన్మానిస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

మఠంపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం పరిశీలించేందుకు వెళ్లిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్‌కు పీహెచ్‌సీ వైద్యాధికారి, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈనెల 30 పదవీ విరమణ పొందనున్న ఆయనకు వారు పూలు చల్లుతూ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం పీహెచ్‌సీ కార్యాలయ రికార్డులను డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌నాయక్, వైద్యసిబ్బంది, ఆశా వలంటీర్లు, పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చిలుకూరు : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సురభి రాంబాబు అన్నారు. గురువారం చిలుకూరు మండలంలోని బేతవోలులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలతో కలిగే అనార్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డ్రగ్స్‌కు భానిసలై జీవితాలను ఆగం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాలు ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం షీటీంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వస్త్రదానం

మునగాల : కార్తీక మాసం సందర్భంగా మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో గురువారం కలకోవ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పనస శంకర్ -లక్ష్మి దంపతులు వస్త్రదానంతో పాటు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కాలె సామియేలు, గన్నా నరసింహారావు, తాడువాయి పీఏసీఎస్ చైర్మన్ తొగరు సీతారాములు, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, నాయకులు పాషా, బి.వెంకటేశ్వర్లు, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గిరిజన హక్కుల కోసం పోరాటం చేయాలి

హుజూర్‌నగర్ : గిరిజన హక్కుల కోసం పోరాటం చేయాలని గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కెళావత్ మధు నాయక్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మఠంపల్లి మండలం తుమ్మల తండా వాసి సాదాసోత్ స్వామినాయక్‌ను గిరిజన శక్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన శక్తి మఠంపల్లి మండల అధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, వెంకటేష్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారులను నియమించాలని వినతి

నేరేడుచర్ల : ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు ప్రత్యేక అధికారులను నియమించాలని కోరుతూ గురువారం సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గల గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురి అవుతున్నారని, కావున ప్రత్యేక అధికారులను నియమిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.

1న బ్రాహ్మణ సంఘం వన భోజనాలు

హుజూర్‌నగర్ : డిసెంబర్ 1న బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. గురువారం పట్టణంలో నిర్వహించిన హుజూర్‌నగర్ బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సమావేశంలో కార్తీక వన సమారాధన కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఆ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఎం.దామోదరాచార్యులు, బలరామమూర్తి, శ్యాంసుందర్, ఉమ, రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

రేపు మాదిగల ఆత్మీయ సమ్మేళనం

మఠంపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో ఈనెల 23న జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు మాదిగ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమ్మేళనానికి మాదిగ మేధావులు, విద్యార్థులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని గోవిందపురం వద్ద ప్రమాదానికి గురై కాలు విరిగిన రుంజ రాములుకు, ఇటీవల మృతి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు కుటుంబాలకు చెరో 25 కేజీల చొప్పున బియ్యాన్ని గురువారం మాల మహానాడు నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ బాబురావు, నాయకులు జ్ఞానయ్య, రాములు, పున్నయ్య, అరుణ్, రాము, వినోద్, ప్రవీణ్, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

హుజూర్‌నగర్ : గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలని టీఎస్‌టీయూసీ నాయకుడు రోషపతి కోరారు. ఈమేరకు గురువారం హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి విన్నవించారు. కార్మికులు దుర్గారావు, చంద్రకళ, కుమారి, గోపి కాశీం ఉన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

నడిగూడెం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29 నిర్వహించబోయే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. ఈమేరకు గురువారం మండలంలోని కరివిరాలలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పార్టీ మండల కమిటీ సభ్యుడు ఎస్‌కె.మస్తాన్, నాయకులు కేశగాని భద్రయ్య, వెంకటరెడ్డి, సతీష్‌రెడ్డి, అంజయ్య, వీరయ్య, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

మేళ్లచెరువు : సూర్యాపేటలో జరిగే సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సైదులు, రాములు, అంజి, వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

పాత భవనాన్ని వెంటనే తొలగించాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం

మునగాల : మండల కేంద్రంలో ఇటీవల రూ.1.55 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నప్పటికీ ప్రారంభించకపోవడంతో బుధవారం సాక్షి దినపత్రికలో 'నిర్మించారు.. ప్రారంభం మరిచారు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ కోటాచలం స్పందించారు. మునగాల మండల కేంద్రంలో నూతన భవనం ముందు ఉన్న పురాతన భవనాన్ని గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం తహసీల్దార్, ఎంపీడీఓ, పీహెచ్‌సీ వైద్యాధికారితో సమావేశమయ్యారు. పురాతన భవనం తొలగించేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి ఉందని, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులతో చర్చించి భవనాన్ని వీలైనంత త్వరగా కూల్చివేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పురాతన భవనం తొలగించిన వెంటనే నూతన భవనం ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.రవీందర్ ఉన్నారు.



మునగాల పీహెచ్‌సీలో ఎంపీడీఓ, తహసీల్దార్‌తో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

సర్వే డేటా ఎంట్రీ వేగవంతం చేయాలి

- ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల : సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతం చేయాలని కోదాడ డివిజన్ ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. డేటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ ఎస్.రామారావు తదితరులు ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడరూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. కోదాడ మండలంలోని రెడ్లకుంటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను పొందాలన్నారు. నిబంధనల ప్రకారం తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లెల ప్రసాద్, గంగవరపు లక్ష్మణ్‌రావు, కునుకుంట్ల అంబరీష్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



రెడ్లకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వరప్రసాద్‌రెడ్డి

ఘనంగా అయ్యప్ప పడిపూజ

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్‌తండాలో గురువారం రాత్రి అయ్యప్పస్వామి మండల మహా పడిపూజను గురుస్వాములు ఎం.రవిగురుస్వామి, బత్తుల తిరుపతయ్యగురుస్వామి, సైదాగురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాముల భజనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాణోతు జగన్‌నాయక్, మాజీ సర్పంచ్ గోవింద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ బాలునాయక్, నవీన్ నాయక్, భాస్కర్‌నాయక్, రాముడునాయక్, శ్రీను, నాగు, బాబు, హుమన, బాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పడి పూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం : ఆర్డీఓ

హుజూర్‌నగర్ : సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆర్‌డీఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో టీజేఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎస్కే సైదా, నాగేంద్రచారి, ఎస్కే జానీ, నాగేందర్, యాసిన్‌బాబా, జానీపాషా, రహీం, ఖయ్యుమ్, మధుసూదన్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గోపాల్



గోపాల్‌ను అభినందిస్తున్న పద్మశాలి సేవా సంఘం సభ్యులు

కోదాడ : కోదాడ పట్టణానికి చెందిన పద్మశాలి సేవా సంఘం సభ్యుడు సంగిశెట్టి గోపాల్ ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రెండవసారి నియమితులయ్యారు. ఈమేరకు గురువారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకటి రాజ్‌కుమార్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కోదాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను అభినందించారు. కొంగర నర్సింహారావు, నక్కా చంద్రం, నాగరాజు, పిండిప్రోలు శ్రీను, గిరిప్రసాద్ పాల్గొన్నారు.

ఇరువురిపై కేసు నమోదు

మునగాల : పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తి, విక్రయించిన వ్యక్తిపై మునగాల పోలీసులు గురువారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన శెట్టి వెంకటేశ్వర్లు తన నివాసంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం అందుకున్న సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేసి రెండు గోనె సంచుల్లో ఉన్న క్వింటా పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. మోతె మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి దేవరం ధనలక్ష్మి ఈ పీడీఎస్ బియ్యాన్ని వెంకటేశ్వర్లుకు విక్రయించారని తేలింది. దీంతో సదరు డిప్యూటీ తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శెట్టి వెంకటేశ్వర్లు, దేవరం ధనలక్ష్మిలపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని ఎస్ఐ తెలిపారు.

యువత దేశ రక్షణలో ఉండాలి

గరిడేపల్లి : విద్యార్థులు, యువకులు దేశ రక్షణలో ఉండాలి కాని గంజాయి మత్తులో కాదని ఎస్ఐ చలిగంటి నరేష్ అన్నారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో 'మత్తుకు దూరంగా ఉందాం- మంచి భవిష్యత్ నిర్మించుకుందాం 'అనే అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. యువత సెల్‌ఫోన్ వీడాలి.. పుస్తకాలకు దగ్గరవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులతో ఆలోచన శక్తి మెరుగు

చిలుకూరు : టాలెంట్ టెస్టులతో విద్యార్థుల్లో ఆలోచన శక్తి మెరుగవుతుందని ఎంఈఓ గురవయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గురువారం చిలుకూరు ఎంఈఓ కార్యాయలంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు శ్రీ విష్ణు భారత్ గ్యాస్ నిర్వాహకుడు కొల్లు శ్రీనివాస్‌రావు బహుమతులు అందజేశారు. కాంప్లెక్స్ హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా మాజీ అధ్యక్షుడు చందా శ్రీనివాస్‌రావు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు



చిలుకూరు : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ, జీహెచ్ఎం

మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, మండల విద్యాశాఖ నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు పి.జయవాణిదేవి, నలబోలు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఎం.ప్రభాకర్ వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి ఉపేందర్‌రావు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు ఎస్‌కె.మీరాజుద్దీన్, కె.ఉమామహేశ్వరరావు, ఇమామ్‌సాహెబ్, భగీరథ, సునీత, కరుణాకర్, సత్యనారాయణ, రవి, రాంబాబు, వీఎల్ఎస్.చారి, శోభన్‌బాబు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ విజేతలకు మెమొంటోలు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులకు జేవీవీ ఆధ్వర్యంలో గురువారం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలుగా మండల విద్యాశాఖ అధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జ్ హెచ్ఎం మాతంగి సైదులు, ఉపాధ్యాయులు ఎస్.విజయ్‌కుమార్, శ్యాంబాబు, సత్యనారాయణ, శ్రీనివాస్, మాధవి ఉన్నారు.

మండల స్థాయి చెక్‌ముకి పోటీలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో విద్యార్థులకు గురువారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు మండల విద్యాధికారి కె.వెంకటరెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే టాలెంట్ టెస్టులు

మోతె : విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు అన్నారు. గురువారం మోతె మండలంలోని నామవరం ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు శోభాబాయి, కన్వీనర్ పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

పాలకవీడు : విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించినప్పుడే చదువుపై ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తహసీల్దార్ కమలాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ఎంఈఓ కాటయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, శ్రీరాంరెడ్డి, స్వప్న, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు రహమత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభను జయప్రదం చేద్దాం

కోదాడరూరల్ : నల్లగొండలో డిసెంబర్ 30న నిర్వహించ తలపెట్టిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100వ వసంతాల సభను జయప్రదం చేద్దామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం కోదాడ పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని ఎర్రసైన్యం కదం తొక్కి సభకు హాజయ్యేందుకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేకల శ్రీనివాసరావు, ఎస్‌కె.లతీఫ్, పైడిమర్రి వెంకటనారాయణ, ఉప్పతల శ్రీనివాస్, మోసిన్, జానీ, మీరా ఉన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు